31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

బుధవారం,ఆగస్టు 12 ,2026 పేజీలు : 8

## సమాజ చైతన్యంలో వార్తాపత్రికల పాత్ర కీలకం

### రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 11.** ప్రజాసమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంతో పాటు సమాజాన్ని చైతన్యం చేయడంలో వార్తాపత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. హైదరాబాద్ లో మంగళవారం జరిగిన ఓ ప్రముఖ వార్తాపత్రిక 23వ వార్షికోత్సవ వేడుకలో రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గత 23 ఏళ్ళుగా విశ్వసనీయ సమాచారాన్ని అందిస్తూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వార్తల రూపంలో వెలుగులోకి తీసుకొచ్చి పరిష్కారంలో -మిగతా 2లో

## స్వాతంత్ర్య దినోత్సవ
# వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి



**చురకలు ప్రతినిధి సిరిసిల్ల, ఆగస్టు 11 :** జిల్లాలో ఈ నెల 15వ తేదీన స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అవస రమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులతో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, తప్పనిసరిగా హాజరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.జెండా ఆవిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లు, వేదిక, గ్రౌండ్ తదితర ఏర్పాట్లను పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు, జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కలిగే విధంగా స్టాళ్లలో ప్రదర్శించాలని సూచించారు.దేశభక్తిని ప్రతిబింబించేలా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసేందుకు సంబంధించిన ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథి ప్రసంగం కోసం జిల్లాలోని వివిధ శాఖలు చేపట్టిన ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సంక్షిప్త నివేదికలను జిల్లా పౌర సంబంధాల అధికారికి అందజేయాలని ఆదేశించారు.జిల్లాకు చెందిన ప్రముఖులు, వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వ్యక్తులు వేడుకలకు హాజరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలె క్టర్ సూచించారు.ప్రతి ప్రభుత్వ శాఖ తమ కార్యాలయాల్లో కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించడంతో పాటు జిల్లా స్థాయి వేడుకలకు అధికారు లు, సిబ్బంది హాజరయ్యేలా చూడాలని తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు స్వాతం త్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, అధికారులు, విద్యార్థులకు అవసరమైన మేర తాగునీటి వసతి ఏర్పాట్లు కల్పించాలని అధికారులకు సూచించారు.

### ప్రభుత్వ పాఠశాలలను
## తనిఖీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, మెట్‌పల్లి/ మల్లాపూర్, ఆగస్టు 11:** కోరుట్ల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. మెట్‌పల్లి మండలంలోని వేంపేట, మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ?ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, తరగతి గదుల పరిస్థితి, తాగునీటి సౌకర్యం, పారిశుధ్యం తదితర మౌలిక వసతులను ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో నేరుగా ముచ్చటించి, విద్యార్థుల చదువుల పురోగతిని, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంట సామగ్రిని తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ నాణ్యమైన, -మిగతా 2లో

### విద్యార్థులకు నాయకత్వపు
# లక్షణాలు అవసరం




### అల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 11:** విద్యార్థులకు నాయకత్వపు లక్షణాలు చాలా అవసరమని, దీంతో పాఠశాలలో ప్రత్యేక గుర్తింపు పొందగలుగుతారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని శివవీధిలో గల అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించిన కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పాఠశాలలోని వివిధ విభాగాలైన లక్ష్య, ధ్రువ, సరస్, తేజస్ కెప్టెన్లకు, వైస్ -మిగతా 2లో

# కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి






**చురకలు ప్రతినిధి, కోరుట్ల, ఆగస్టు 11:** కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం కోరుట్ల పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న పోలీస్ సేవలను నిరంతరం పర్యవేక్షించే క్రమంలో భాగంగా ఎస్పీ ఈ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల వివరాలు తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. ప్రతి కేసులో దర్యాప్తును నిబంధనల ప్రకారం సమర్థవంతంగా చేపట్టి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న స్టేషన్ రికార్డులు, కేసు డైరీలు, వివిధ రిజిస్టర్లు పరిశీలించారు. పోలీస్ సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ, బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో ముఖ్యమని, స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను చట్టపరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలో బీట్ వ్యవస్థ అమలు, రాత్రి గస్తీ, నేరాల నియంత్రణ చర్యలు తదితర అంశాలపై ఎస్పీ సమీక్ష నిర్వహించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులు, నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, నేరాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై జీరో టాలరెన్స్ విధానాన్ని అమలు చేయాలని, గంజాయి, డ్రగ్స్, నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను -మిగతా 2లో

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 11 :** జగిత్యాల పట్టణ ప్రముఖ పిల్లల వైద్యులు డా. భీమేష్ తండ్రి కోటగిరి లక్ష్మీనారాయణ అనారోగ్యంతో ఇటీవలే మరణించారు. మంగళవారం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ డా. భీమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. లక్ష్మీనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు నాదేం శంకర్, దాసరి ప్రవీణ్, పోతునూక మహేష్ తదితరులున్నారు.

## మాల్టాలో రోడ్డు ప్రమాదం

### -జగిత్యాల వాసి మృతి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 11 :** యూరప్‌లోని మాల్టాలో మంగళవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జగిత్యాల పట్టణానికి చెందిన జావీద్ అబ్దుల్లా(27) అనే యువకుడు మృతి చెందాడు. మృతుడు పావోలా ప్రాంతంలో నివసిస్తున్నట్లు తెలిసింది. ఈ ప్రమాదం ఖోర్మి పట్టణంలోని ట్రిక్ తల్-హండాక్ వద్ద ఉదయం జరిగిందని, మృతుడు నడుపుతున్న టయోటా టోయేస్ వాహనం, లారీలు ఢీకొన్నాయి. సమాచారం అందుకున్న వెంటనే సివిల్ ప్రొటెక్షన్ సిబ్బంది, వైద్య బృందం ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. జావీద్ అబ్దుల్లాకు గత మార్చిలో వివాహం అయింది. ఈ వార్త తెలుసుకున్న కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## సమాజ చైతన్యంలో వార్తాపత్రికల పాత్ర కీలకం

**మొదటి పేజీ తరువాయి...**ఆ వార్తపత్రిక చేసిన కృషి అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛకు, బాధ్యతాయుతమైన జర్నలిజానికి ఎంతోప్రాధాన్యత ఉందని మంత్రి అన్నారు.ప్రజల గొంతుకగా నిలుస్తూ, ప్రభుత్వానికి ప్రజలసమస్యలను ఎప్పటి కప్పుడుతెలియజేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదిగా వార్తా పత్రికలు బాధ్యతగా పనిచేస్తున్నట్లు తెలిపారు. 23 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆ పత్రికా యాజమాన్యానికి, పాత్రికేయ సిబ్బందికి మంత్రిఅడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులోనూ మరింత ఉన్నత ప్రమాణాలతో ప్రజాసేవలోముందుకు సాగాలని ఆకాంక్షించారు.

### ప్రభుత్వ పాఠశాలలను

## తనిఖీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే

**మొదటి పేజీ తరువాయి...**రుచికరమైన, శుభ్రమైన పోషకాహారాన్ని మాత్రమే అందించాలని వంట సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు. ?అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఏమాత్రం అలసత్వం వహించవద్దని కోరారు. పాఠశాలల్లో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తమవంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే సంజయ్ హామీ ఇచ్చారు. కోరుట్ల నియోజకవర్గంలోని మొత్తం ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలా అభివృద్ధి చేసి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.

# 51 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ సాధనకు 1న మహాధర్నా

**51 వేల మంది ఉపాధ్యాయులతో భారీ ఆందోళన**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 11 :** 51 శాతం ఫిట్‌మెంట్‌తో కూడిన పీఆర్సీ సాధనతో పాటు ఉపాధ్యాయుల ప్రధాన సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1న రాష్ట్ర రాజధానిలో 51 వేల మంది ఉపాధ్యాయులతో మహాధర్నా నిర్వహించనున్నట్లు పీఆర్టీయూటీఎస్ జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. కోరుట్ల మండలంలోని పలు పాఠశాలలను ఆయన సందర్శించి ఉపాధ్యాయులకు సంఘ సభ్యత్వాన్ని నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయులను తీవ్రంగా నిర్లక్ష్యం చేసి వారి సమస్యలను పట్టించుకోకపోవడంతో ఆ ప్రభుత్వానికి ప్రజలు తగిన ఫలితం చూపించారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పీఆర్సీ ప్రకటించకపోవడం విచారకరమని విమర్శించారు. ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లలో 51 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలు, సీపీఎస్ రద్దు, సర్వీస్ రూల్స్ అమలు, మహిళా ఉపాధ్యాయులకు 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్, 317 జీవో సమస్య పరిష్కారం, అన్ని శాఖల్లోని ఖాళీలకు వెంటనే జాబ్ చార్జీలు విడుదల వంటి అంశాలు ఉన్నాయని తెలిపారు. ఈ డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 1న రాష్ట్ర రాజధానిలో సుమారు 51 వేల మంది ఉపాధ్యాయులతో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. మహాధర్నాను విజయవంతం చేయడం ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోగలమని కోరుట్ల మండల శాఖ అధ్యక్షుడు అబ్దుల్ వాజిద్, ప్రధాన కార్యదర్శి జక్కుల నవీన్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు సురేఖ, జ్యోతిలక్ష్మి, సురేష్, రామస్వామి, తిరుపతి, సత్యనారాయణ, ఆంజనేయులు, శ్వేత, శశాంక్, యూసుఫ్ అలీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌కు కనువిప్పు కలగాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 11:** సీఎం రేవంత్ కు కనువిప్పు కలగాలని, కన్నెపల్లి పంప్ హౌస్ ప్రారంభించి రైతులకు నీళ్లు ఇవ్వాలని మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా యూట్యూబ్ కళాకారుల బోనాల జాతర వర్కింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల కార్యక్రమానికి మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయమైన బోనాల పండుగను ఇంత ఘనంగా నిర్వహించినందుకు కళామతల్లి ముద్దుబిడ్డలైన కళాకారులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర మరువలేనిదన్నారు. ఆనాడు తెలంగాణ సాధన కోసం కళాకారులు బోనమెత్తితే, నేడు ప్రజల సంక్షేమం కోసం బోనమెత్తారన్నారు. బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో కళాకారులను కడుపులో



పెట్టి చూసుకున్నారని గుర్తు చేశారు. ఎప్పుడు రాజకీయ విమర్శల కోసం కాకుండా రైతు ప్రయోజనాల కోసం ఆలోచించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనువిప్పు కావాలన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ ఆన్ చేసి రైతులకు నీళ్లు ఇచ్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డికి కనువిప్పు కలగాలని అమ్మవారిని కోరినట్లు, అమ్మవారి కృపతో జగిత్యాల జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావు, సారంగాపూర్ మండల అధ్యక్షుడు తేలు రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడిగేలా గంగారెడ్డి, రామకృష్ణ కాలేజ్ అధినేత రామకృష్ణ, పట్టణ కౌన్సిలర్లు లక్ష్మి, చంద్రకళ, గంగమల్లు గంగాధర్, నాయకులు అనురాధ, బొల్లరపు కళ్యాణి, నవీన్, ఆరుముల్ల మానస, శివకుమార్, భాగ్యలక్ష్మి, పుష్ప, లక్ష్మణ్, యూట్యూబ్ కళాకారులు, నాయకులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు నాయకత్వపు

## లక్షణాలు అవసరం

**మొదటి పేజీ తరువాయి...**కెప్టెన్లకు ఎన్నికల నిర్వహణ అనంతరం ఫలితాల ప్రకటనతో ప్రమాణస్వీకారం నిర్వహించారన్నారు. ఎన్నికల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, బాధ్యత, నైతిక విలువలను పెంపొందించడం, దేశం, సమాజం మరియు పాఠశాల పట్ల బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం, తల్లిదండ్రులు, గురువులు, పెద్దలను గౌరవించడం, నిజాయితీ, సమయపాలన, కష్టపడి పనిచేయడం వంటి -మంచి లక్షణాలను అలవర్చుకోవడం, విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవలో చురుకుగా పాల్గొనడం, పర్యావరణ పరిరక్షణ, సమితి పరిశుభ్రత మరియు సామాజిక బాధ్యతను ప్రతి విద్యార్థి తన కర్తవ్యంగా భావించడం, తోటి విద్యార్థులతో స్నేహభావంతో మెలగుతూ, ఐక్యతతో ఉండడం తదితర లక్షణాలను నేర్చుకుంటారన్నారు.

## కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగించాలని, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆన్లైన్ మోసాలు, ఓటీపీ, కేవైసీ, ఫేక్ ఇన్వెస్ట్మెంట్ యాప్లు, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్లు నిర్వహించాలని, ప్రమాదకర డ్రైవింగ్, మైనర్ల వాహనాల వినియోగం, మోడిఫైడ్ సైలెన్సర్ల పై చట్టపరమైన చర్యలు కొనసాగించాలని తెలిపారు. ఈ తనిఖీలో మెట్ పల్లి డిఎస్పీ రాములు, ఎస్ఐలు శ్యామ్ రాజ్, గంగాధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో సౌకర్యాలేవి?

**పనిచేయని లిఫ్ట్.. ఇబ్బంది పడుతున్న వికలాంగులు, వృద్ధులు**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ ఆగస్టు 11:** సబ్ డివిజన్ కు పెద్దదిక్కుగా ఉన్న హుజురాబాద్ సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో సౌకర్యాల లేమి కొట్టొచ్చినట్టుగా కనిపిస్తోంది. జమ్మికుంట రోడ్డులోని అద్దె భవనంలో కార్యాలయం నడుస్తోంది. దీనికి శాశ్వతమైన భవనం ప్రభుత్వం నిర్మించాల్సి ఉంది. ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం సమకూరుస్తున్న ఈ కార్యాలయానికి శాశ్వత భవనం లేకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. ప్రతిరోజు చాలామంది విజిటర్స్ రిజిస్ట్రేషన్ నిమిత్తం ఇతర పనుల నిమిత్తం ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడ కనీసం తాగునీటి వసతి కూడా అందుబాటులో లేదు. వాహనాలను రోడ్డుపైనే అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయాల్సి వస్తోంది. అయితే రిజిస్ట్రార్ కార్యాలయం మొదటి అంతస్తులో ఉంది. కింద ఫ్లోర్లో డాక్యుమెంట్ రైటర్లు కూర్చుంటున్నారు. అయితే వృద్ధులు వికలాంగులు మొదటి అంతస్తుకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు. కార్యాలయంలో లిఫ్ట్ పనిచేయక చాలా రోజులైంది అని విసిటర్లు వాపోయారు. అధికారులు ఇక్కడ విజిటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో శ్రద్ధ చూపడం లేదని తెలుస్తోంది. వికలాంగులు వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని అధికారులు కనీస సౌకర్యాలను కల్పించాలని లిఫ్ట ను బాగు చేయించాలన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 11 :** జగిత్యాల పట్టణంలోని 33వ వార్డుకు చెందిన కుక్కల పెద్ద భీమయ్యకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.1లక్ష విలువగల చెక్కును మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంబాల సుజాత రాము, నాయకులు శరత్ రావు, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సౌదీ అరబియాలో అబూ మాథెన్ జార్జ్, డీసీఎం వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న సాటా రియాద్ ప్రతినిధులు

**రియాద్,ఆగస్టు, 11 :** రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం శ్రీ అబూ మాథెన్ జార్జ్, డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ ఒ ఛార్జ్ డి అఫైర్స్ (ఎ. ఐ.)కి నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో సాటా రియాద్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గార్డెన్ రెస్టారెంట్ 2, అల్ ఉరైజా అల్ ఘర్బియాహ్, రియాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ భారతీయ కమ్యూనిటీల ప్రతినిధులు, సభ్యులు పాల్గొని శ్రీ అబూ మాథెన్ జార్జ్ తో తమ అనుబంధాన్ని, ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయనతో తమ అనుభవాలు, జ్ఞాపకాలను పంచుకుంటూ, భవిష్యత్ నియామకాలు మరియు బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సాటా రియాద్ తరఫున ఆయన రియాద్‌లో విధులు నిర్వహించిన సమయంలో భారతీయ కమ్యూనిటీకి అందించిన సహకారం, మద్దతు మరియు మార్గదర్శకత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అబూ మాథెన్ జార్జ్ స్నేహపూర్వక, ప్రశాంతమైన మరియు ఆత్మీయ స్వభావాన్ని పలువురు ప్రశంసించారు. ముఖ్యంగా, వివిధ భారతీయ కమ్యూనిటీలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, అందరితో చిరునవ్వుతో సాన్నిహిత్యంగా మెలిగిన తీరు ఆయనకు ప్రత్యేకమైన గౌరవాన్ని, అభిమానాన్ని సంపాదించిందని పేర్కొన్నారు. ఈ వీడ్కోలు కార్యక్రమం రియాద్‌లో ఆయన పదవీకాలంలో భారతీయ కమ్యూనిటీలతో ఏర్పరచుకున్న స్నేహపూర్వక సంబంధాలకు ప్రతిబింబంగా నిలిచింది. సాటా రియాద్ కోర్ టీమ్ సభ్యులు ఖాజా ముజమ్మిల్ ఉద్దీన్ మరియు నూర్ ఉద్దీన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ అబూ మాథెన్ జార్జ్ కు ఈ సందర్భంగా సాటా వ్యవస్థాపకులు మల్లేశన్, వివిధ ప్రాంతల అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ , శార్వాణి, అలాగే కోర్ టీమ్ సభ్యులు కోకిల ఒతులూరి, అర్షియా, ప్రీతి చౌహాన్, యోగేశ్వరా రావ్ వీరవల్లి, అహ్మద్ అబ్దుల్ కరీమ్, మిధున సురేష్, ముదిగొండ శంకర్, మురళీకృష్ణ బూసి, లోకేష్ తల్లా, అహ్మద్ మొహియుద్దీన్ రోజధర్ సయ్యద్ (అస్లాం), పెంటపాటి శ్రీచరణ్, దూడం సంజీవ్, శేఖర్ పడాల, షేక్ అస్లాం పాషా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన భవిష్యత్ నియామకాలు మరియు బాధ్యతల్లో మరింత విజయాన్ని సాధించాలని ఆకాంక్షించింది.

## ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు విలేకరి, రాయికల్ ఆగస్టు 11 :** రాయికల్ మండలం ఇటిక్యాల్ గ్రామానికి చెందిన ఆర్ఎంపి కొమురవెల్లి రాజేందర్ మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరి వెంట ఎంపీడీవో చిరంజీవి, సర్పంచ్ లు నీరటి శ్రీనివాస్,దేవుని రవి,ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు,నాయకులు మరి పెల్లి శ్రీనివాస్,మండలోజు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారు గృహ జ్యోతి దరఖాస్తు చేసుకోవాలి

**- ఆగస్టు 10 వరకు విద్యుత్ శాఖ సెక్షన్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ**
**- అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**- విద్యుత్ శాఖ ఇంజనీర్ శ్రీరాముల సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం, ఆగస్టు (11) :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు విద్యుత్ బిల్లులపై రాయితీ కల్పిస్తున్న నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మండలంలోని అర్హులైన ప్రజలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ శాఖ ఇంజనీర్ శ్రీరాముల సతీష్ అన్నారు. అగస్టు 20వ తేదీ వరకు సంబంధిత విద్యుత్ శాఖ సెక్షన్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మంగళవారం పెర్కోన్నారు. మండలం లోని గోదుర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండ,ఫకిర్ కోండాపుర్, యామపుర్,ఇబ్రహీంపట్నం, వేములకుర్తి, బర్దిపూర్, ములరాంపూర్, కేశాపూర్, కోజన్ కొత్తూర్,ఎర్దండి గ్రామాలకు చెందిన అర్హులైన కుటుంబాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,ఇంకా దరఖాస్తు చేసుకోని లబ్ధిదారులు వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బంది ద్వారా అధికారులను సంప్రదించి గృహ జ్యోతి పథకం కింద అర్హులైన కుటుంబాలకు విద్యుత్ వినియోగంపై ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పొందేందుకు అవసరమైన పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, తాజా విద్యుత్ కన్స్యూమర్ బిల్లు, మొబైల్ నంబర్ వివరాల జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా జత చేయాలని పేర్కొన్నారు. గ్రామాల వారీగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, ప్రజలు ఎలాంటి మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా సెక్షన్ కార్యాలయంలోనే దరఖాస్తులు సమర్పించాలని ఎఈ సూచించారు.

# సిపిఐ నాయకునికి ఎమ్మెల్యే సంజయ్ ఆర్థిక సహాయం

**-బాధితుడిని పరామర్శించి నగదు అంచేసిన స్థానిక నాయకులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగస్టు (11) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం వర్షకొండ గ్రామానికి చెందిన సిపిఐ నాయకుడు నారె టైలర్ సాయన్న అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్పందించారు. మంగళవారం స్థానిక నాయకుల ద్వారా ఆయనకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నాయకులు సాయన్నను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే తరఫున నగదు సహాయాన్ని అందజేశారు. ప్రజా సమస్యల పట్ల ఎమ్మెల్యే సంజయ్ ఎల్లప్పుడూ స్పందిస్తారని, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ఆర్థిక సహాయం అందించినందుకు నారె సాయన్న కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ నాయకులు మామిడి సురేష్ రెడ్డి, దోమకొండ రాజన్న, మంగిపెల్లి లక్ష్మణ్, దోంతుల తుక్కారాం, సల్కం నర్సయ్య, బాయి లింగారెడ్డి, బటు భూమన్న, మీరా రాజేందర్, అరపెల్లి రాజేష్ తదితరులు ఉన్నారు.

## బృందావనం రిసార్ట్ అధినేత కొండలరావు పుట్టినరోజు వేడుకలు



**చురకలు ప్రతినిధి, కొడిమ్యాల ఆగస్టు 11 :** కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి గ్రామంలో ఉన్న బృందావనం రిసార్ట్ అధినేత కొండల్‌రావు పుట్టిన రోజు వేడుకలను ప్రెస్ మిత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా మిత్రుల సమక్షంలో కొండల్ రావు కేక్‌కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ప్రెస్ మిత్రులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అదే రోజు నవగీతం న్యూస్.స్టార్ 9 న్యూస్ రిపోర్టర్ చెన్న దేవేందర్ పుట్టినరోజు కూడా కావడంతో బృందావనం రిసార్ట్‌లోనే మీడియా మిత్రుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొని స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులు మాట్లాడుతూ కొండల్ రావు, చెన్న దేవేందర్‌లు ఆయురారోగ్యాలతో, ఆనందంగా, అభివృద్ధితో, శ్రేయస్సుతో జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చొక్కాల మహిపాల్, చెన్న దేవేందర్, కొండూరి సురేష్, భోగ సూర్య, మార్గం ఆదిత్య, కంచర్ల గంగాచారి, కొత్తూరు పవన్ తదితర ప్రెస్ మిత్రులు పాల్గొన్నారు.

## ఆగష్టు 31 వరకే చివరి అవకాశం

**- గ్రామ పంచాయతీల్లో అర్హులైన వారు దరఖాస్తులు ఇవ్వాలి**
**-ఇబ్రహింపట్నం ఎంపిడిఓ సిహెచ్ గణేష్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (11) :** కొత్త పెన్షన్ కోసం అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల ఎంపీడీవో సిహెచ్ గణేష్ మంగళవారం పేర్కొన్నారు. ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలోని గోదుర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్,వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి, కోమటికోండా పుర్, వర్షకోండ, డబ్బ, అమ్మకపెట్, ఎర్రాపుర్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామాల్లో కొత్త పెన్షన్ దరఖాస్తులను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు స్వీకరించాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, అవసరమైన ధ్రువపత్రాలను పరిశీలించి నమోదు చేయాలన్నారు. వితంతు పెన్షన్, దివ్యాంగుల పెన్షన్, ఒంటరి మహిళల పెన్షన్, గీత కార్మికుల పెన్షన్, చేనేత కార్మికుల పెన్షన్, ఫైలేరియా బాధితుల పెన్షన్, డయాలసిస్ రోగుల పెన్షన్‌లకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు అవసరమైన పత్రాలతో గ్రామ పంచాయతీ కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దరఖాస్తులు సమర్పించాలని అగష్టు 31 వరకే చివరి అవకాశం ఉంటుదని ఎంపీడీఓ సీహెచ్ గణేష్ తెలిపారు.

## వృద్ధులకు టాస్క్ సేవలు అభినందనీయం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి ఆగస్టు 11 :** జిల్లా లో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘాల ప్రతినిధులు చేస్తున్న సేవలు అభినందనీయమని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అన్నారు. మంగళవారం మెట్ పల్లి లో మున్సిపల్ చైర్మన్ స్వగృహ భవన్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ముద్రించిన వృద్ధుల చట్టం పత్రిక లను మున్సిపల్ చైర్మన్ లింబాద్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మెట్ పల్లి డివిజన్ కేంద్రం లో సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు వొజ్జెల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్,కోశాధికారి ఎం.స్వామిల బృందం నిరాధరణకు గురవుతున్న వృద్ధులకు అండగా ఉంటూ వారి కేసుల పరిష్కారం కు చేస్తున్న కృషి ని అభినందించారు.సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ అనేక సందర్భాల్లో పలువురు భాధిత వృద్ధులు మా అసోసియేషన్ ను ఆశ్రయిస్తున్నారని, వారి పిల్లలకు కౌన్సిలింగ్ ఇస్తూ పరిష్కారం చూపుతున్నామని, వినని వారిపై ఆర్డీ వో లకు ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి,మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు వొజ్జెల బుచ్చి రెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్, కోశాధికారి మద్దెనపల్లి స్వామీ,ఎం.డీ.యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు విలేకరి, రాయికల్ ఆగస్టు 11 :** రాయికల్ మండలం ఇటిక్యాల్ గ్రామానికి చెందిన ఆర్ఎంపి కొమురవెల్లి రాజేందర్ మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వీరి వెంట ఎంపీడీవో చిరంజీవి, సర్పంచ్ లు నీరటి శ్రీనివాస్,దేవుని రవి,ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు,నాయకులు మరి పెల్లి శ్రీనివాస్,మండలోజు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## భూమి కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 11 :** ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన బాధిత రైతుల న్యాయం చేయాలని కోరుతూ బిసి,ఎస్సి,ఎస్టి జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్మపురి తహసీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమం లో బిసి,ఎస్సి,ఎస్టి జెఏసి జిల్లా అధ్యక్షులు మానాల కిషన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాజారాం , తిరుపతి , లక్ష్మణ్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో శ్రావణ సప్తాహ ఉత్సవాలు

**చురకలు విలేకరి, మల్యాల, ఆగస్టు 11 :** కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఈనెల 13 నుంచి 19వ తేదీ వరకు శ్రావణ సప్తాహ ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు.ఏడు రోజుల పాటు విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు, వివిధ ఆర్జిత సేవలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.13న గురువారం: విశ్వక్సేనారాధన, వాస్తు పుణ్యాహవచనం, రక్షాబంధనం, ఋత్విక్ వరణం నిర్వహించి స్వామివారికి పంచామృత అభిషేకం, సహస్ర నామార్చన, పట్టువస్త్రాలంకరణ చేపడతారు. స్వామి, లక్ష్మీ అమ్మవారి సన్నిధిలో పంచామృత అభిషేకం, సహస్రనామార్చనతో పాటు సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చన, ఒడిబియ్యం సమర్పణ, శ్రీ వేంకటేశ్వరస్వామివారి సేవ నిర్వహిస్తారు.14న శుక్రవారం: ఆంజనేయస్వామివారికి అభిషేకం, పంచామృతాభిషేకం,పట్టువస్త్రాలంకరణ,సహస్రనామార్చన, వేంకటేశ్వరస్వామి,అమ్మవారి సన్నిధిలో



అభిషేకం, సహస్రనామార్చన, ఆండాళ్ అమ్మవారి అభిషేకం నిర్వహించనున్నారు.15న శనివారం: ఆంజనేయ స్వామివారికి అభిషేకం, పంచామృతాభిషేకం,పట్టువస్త్రాలంకరణ, సహస్ర నామార్చన, వేంకటేశ్వరస్వామి, అమ్మ వారి సన్నిధిలో అభిషేకం, సహస్ర నామార్చన నిర్వహిస్తారు. సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చన, ఒడిబియ్యం సమర్పణ, శ్రీ వేంకటేశ్వరస్వామివారి సేవ ఉంటుంది.16న ఆదివారం: స్వామివారికి అభిషేకం, పంచామృతాభిషేకం, పట్టువస్త్రాలంకరణ, సహస్రనామార్చన, వేంకటేశ్వరస్వామి, అమ్మవారి సన్నిధిలో అభిషేకం, సహస్రనామార్చన నిర్వహిస్తారు. సాయంత్రం కుంకుమార్చన, ఒడిబియ్యం సమర్పణ, వేంకటేశ్వర స్వామివారి సేవ నిర్వహించనున్నారు. 17న సోమవారం: ఆంజనేయస్వామి వారికి అభిషేకం, పంచామృతాభిషేకం, పట్టువస్త్రాలంకరణ, సహస్రనామార్చన, వేంకటేశ్వరస్వామి, అమ్మవారి సన్నిధిలో అభిషేకం, సహస్రనామార్చన నిర్వహిస్తారు. సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చన, ఒడిబియ్యం సమర్పణ, వేంకటేశ్వరస్వామివారి సేవ ఉంటుంది. 18న మంగళవారం: ఆంజనేయస్వామి వారికి అభిషేకం, పట్టువస్త్రాలంకరణ, సహస్రనామార్చన, వేంకటేశ్వరస్వామి, అమ్మవారి సన్నిధిలో అభిషేకం, సహస్రనామార్చన నిర్వహిస్తారు. సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చన, ఒడిబియ్యం సమర్పణ, వేంకటేశ్వరస్వామివారి సేవ నిర్వహించనున్నారు.19న బుధవారం: శ్రావణ శుద్ధ సప్తమి సందర్భంగా ఆంజనేయ స్వామివారికి 108అష్టోత్తర కలశాభిషేకం, పట్టువస్త్రాలంకరణ, సహస్రనామార్చన నిర్వహిస్తారు. వేంకటేశ్వర స్వామి,అమ్మవారి సన్నిధిలో పంచామృతాభిషేకం,సహస్రనామార్చన,ఆండాళ్ అమ్మవారి అభిషేకం చేపడతారు. సాయంత్రం అమ్మవారికికుంకుమార్చన,ఒడిబియ్యం సమర్పణతో పాటు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి "గుడదా వాసన సేవ" నిర్వహించనున్నారు.ఈ శ్రావణ సప్తాహ ఉత్సవాల్లో భక్తులు పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ అధికారులు కోరారు.

# తాటిపల్లిలో రైతు నేస్తం కార్యక్రమం

**చురకలు విలేకరి, మల్యాల, ఆగస్టు 11:** మండలంలోని తాటిపెల్లి రైతువేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పామాయిల్ తోటల సాగు, తేనెటీగల పెంపకం, నానో యూరియా వినియోగం, వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా శాస్త్రవేత్తలు రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే. చంద్రదీపక్, ఏఈఓలు కే. శ్రీనివాస్,



ఈ. శ్రీనివాస్, ఎస్. శ్రీలేఖ, తాటిపెల్లి గ్రామానికి చెందిన రైతులు అట్ల తిరుపతిరెడ్డి, సూర రామిరెడ్డితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.ఎరువుల దుకాణాల్లో తనిఖీలు.అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మండలంలోని పలు ఫెర్టిలైజర్ దుకాణాలు, తక్కళ్లపల్లి సొసైటీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, ఈ-పాస్ మిషన్లను పరిశీలించారు. ఎరువుల నిల్వలు, విక్రయాల వివరాలను అధికారులతో తనిఖీ చేయించారు.రైతులకు నాసిరకం




ఎరువులు విక్రయించినా, నిర్ణీత ధరల కంటే అధిక ధరలకు విక్రయించినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి హెచ్చరించారు. రైతులకు ఎరువుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

# మార్కండేయ ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తా

### -జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 11:** మార్కండేయ ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్యలు భూమి పూజ చేశారు. అంతకుముందు ఆలయంలో స్వామివారిని దర్శించుకుని



ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని కుల సంఘాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశామన్నారు. మార్కండేయ ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాజకీయాల్లోకి రాకముందే పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినట్లు గుర్తు చేశారు. సీఎం రేవంత్రెడ్డి సహకారంతో జగిత్యాల పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ఏఎంసి చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం, టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్, కో-ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, వీరబత్తిని శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, కౌన్సిలర్లు పవిత్ర మహేష్, సాయికిరణ్,వేముల శ్రీనివాస్, పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్, కార్యవర్గ సభ్యులు, సంఘం సభ్యులు, నాయకులు క్యాదసు నాగయ్య, నక్కల రవీందర్ రెడ్డి,వినోద్,కుసరి అనిల్, దుమల రాజ్ కుమార్,మహేందర్, శ్రవణ్,పంబాల రాము, కూతురు శేఖర్, దాసరి ప్రవీణ్, అల్లే గంగ సాగర్, డిఈ మిలింద్,ఏఈ విజయ్ పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం

**-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగష్టు 11 :** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేద ప్రజలకు వరం లాంటిదని కాంగ్రెస్‌పార్టీపట్టణ అధ్యక్షులు చెన్నిబాబు అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఉజుమా అంజుమ్ భర్త ఆమీర్‌కు 30వేల రూపాయల సీ ఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్‌పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సంవత్సరానికి సుమారు రూ.1000కోట్లకు పైన నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.ఇది నిరుపేదలకు ఆసరాగా నిలుస్తుందని అన్నారు. పార్టీలకతీతంగా సీఎంఆర్ఎఫ్ పథకం ఇవ్వడం హర్షించదగిన విషయమని పేర్కొన్నారు.ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు నిధులు విడుదల చేసినందుకు ప్రభుత్వానికి అంజూమ్ వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు, బండారి బాల్రెడ్డి,గంట బుచ్చాగౌడ్, ద్యాగం లక్ష్మినారాయణ,మిర్యాలకర్ చందు,పందిర్ల శ్రీనివాస్‌గౌడ్ గంట వెంకటేష్ గౌడ్,బింగి మల్లేశం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శ్రమదానం

**-విద్యార్థులు సేవాభావం అలవరుచుకోవాలి**

**-జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి వాసరవేణి పర్శరాములు**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట ఆగష్టు 11 :** విద్యార్థులు విద్యార్థి దశనుండే ఉత్తమ లక్షణాలను, సేవాభావంను అలవరుచుకోవాలనీ భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా, సామాజిక సేవకులుగా రాణిస్తారనీ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి వాసరవేణి పర్శరాములు అన్నారు.ఆగష్టు 11న యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రోగ్రాం అధికారి వాసరవేణి పర్శరాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, అందులో భాగంగానే ఈరోజు కళాశాలలో పరిశుభ్రతకోసం గడ్డి చెక్కి,చెత్త చెదారం తొలిగించడం జరిగిందనీ అన్నారు. విద్యార్థులు వాలంటీర్లుగా స్వయంగా పాల్గొనడం ద్వారా శ్రమ విలువ తెలుసుకోవడంతో పాటు, శ్రమను గుర్తిస్తారనీ, ఉత్తమ పౌరులుగా రాణిస్తారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి వాసరవేణి పర్శరాములు, అధ్యాపకులు మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, జ్యాతోతు శ్రీనివాస్, వెల్దండి సౌమ్య, అగోలం గౌతమీ, బోధనేతర సిబ్బంది కనిమేని దేవేందర్, షాహినా సుల్తానా, నిఖిల్ 100 మంది ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పదిర గ్రామంలో అంతర్జాతీయ తల్లిపాల దినోత్సవం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగష్టు 11 :** ఎల్లారెడ్డిపేట మండలం పదిరగ్రామంలో అంతర్జాతీయ తల్లి పాలదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.తల్లిపాల ప్రాముఖ్యత, శిశువులకు తల్లిపాలు అందించడం వల్ల కలిగే ఆరోగ్యప్రయోజనాలపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని, వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడం లో కీలక పాత్ర పోషిస్తాయని ఆరోగ్య సిబ్బంది వివరించారు. శిశువు పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం, మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే అందించడం అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోనాల మణెమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి దివ్య, ఆశా వర్కర్ పద్మ, అంగన్వాడీ టీచర్ సుమలత, ఆయాలు రజిత, లక్ష్మవ్వ, గర్భిణీలు, బాలింతలు మరియు మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమం అవగాహనతో పాటు ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేలా నిర్వహించబడింది.

## రాజన్నపేటలో ఘనంగా బోనాల పండుగ



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగష్టు 11 :** ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బోనాల సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.పసుపు, కుంకుమలతో అలంక రించిన బోనాలను చిన్నారులు భక్తిశ్రద్ధలతో తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. పోతురాజు వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకుని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, సర్పంచ్ బాపురెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ ముక్క శంకర్, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.భక్తి, సాంప్రదాయాల నడుమ బోనాల వేడుకలు ఆనందోత్సాహాలతో సాగాయి.



## నూతన ఎస్సై రమేష్ గౌడ్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగష్టు 11 :** ఎల్లారెడ్డిపేట మండల సబ్ ఇన్స్పెక్టర్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన రమేష్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సై రమేష్ గౌడుకు పరిచయం అయ్యారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఎస్సై రమేష్‌గౌడ్‌ను కలిసిన వారిలో మాజీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు డైరెక్టర్ గుల్లపల్లి లక్ష్మారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి నంది కిషన్ రాములు రావుల లింగారెడ్డి గుర్రాల రాజిరెడ్డి వంగ శ్రీకాంత్ రెడ్డి, సిరిపురం నరేందర్ తదితరులు పాల్గొన్నారు,

## వర్షానికి కూలిపోయిన ఇంటిని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట ఆగష్టు 11 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సద్ది సర్వారెడ్డి ఇంటి పై కప్పు సోమవారం కురిసిన వర్షానికి కూలీ పోయింది.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు మంగళవారం వెళ్లి ఆ ఇంటిని పరిశీలించారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అద్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి తహసీల్దార్ సుజాతతో చెరవాణిలో మాట్లాడారు,ఇంటి పై కప్పు కూలిపోయి నష్టపోయిన సర్వారెడ్డికి ప్రభుత్వం నుండి సహాయం అందచేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి,ఏఎంసి వైస్ ప్రసిడెంట్ గుండాడి రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు, బండారి బాల్రెడ్డి,గంట బుచ్చాగౌడ్,ద్యాగం లక్ష్మినారాయణ, మిర్యాలకర్ చందు,పందిర్ల శ్రీనివాస్ గౌడ్ గంట వెంకటేష్ గౌడ్,బింగి మల్లేశంయాదవ్, తదితరులు పాల్గొన్నారు,

## గంగమ్మ మైసమ్మ తల్లులకు కాంగ్రెస్ పార్టీ నాయకుల మొక్కులు

**-వర్షాలు బాగా కురవాలని వేడుకున్న నాయకులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగష్టు 11 :** వీర్నపల్లి మండలం రంగంపేట ఎర్రగడ్డ తాండ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి గ్రామ శాఖ ల ఆధ్వర్యంలో లో జంపన్న చెరువు అలుగు దూకుతున్న శుభ సందర్బంగా గంగమ్మ తల్లీ కి మైసమ్మ తల్లికి పూలు కొబ్బరికాయలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొక్కులు చెల్లించుకున్నారు, వర్షాలు బాగా కురవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల మార్కెట్ కమిటీ ఛైర్మెన్ లాకావత్ రాములు నాయక్. ఎర్రగడ్డ తండా ఉపసర్పంచ్ భూక్యా రమేష్. ఏఎంసి డైరెక్టర్ నందగిరి శ్రీనివాస్. వీర్నపల్లి మండల ఉపాధ్యక్షులు భుజంగాల రాజేష్.. బొజ్జ బాలకిషన్. లాకావత్ తిరుపతి. లాకావత్ రాజేందర్.భూక్యా రాజు.తదితరులు. పాల్గొన్నారు

## కరాటేలో రాణించిన విద్యార్థులు




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 11 :** స్థానిక గోదావరిఖని మార్కండేయ కాలనీలోని అమృతరాజ్ ఫంక్షన్ హాల్ లో మొదటి జిల్లా, రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. బషీర్ మాస్టర్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో అడ్డగుంట పల్లి లోని శ్రీరామ విద్యానికేతన్ విద్యార్థులు ఫాతిమా జహ్రా గోల్డ్ మెడల్, మిస్బె యమన్ సిల్వర్ మెడల్, నిశికుమార్ సిల్వర్ మెడల్ సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.వీరిని పాఠశాల కరస్పాండంట్ సూర్యదేవర వెంకటేశ్వర్ రావు,జ్యోతి, కరాటే మాస్టర్ సురేష్ అభినందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ మహంకాళి స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి ఎంతో తోడ్పడతాయని అన్నారు. క్రీడల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నుంచి వచ్చే స్పోర్ట్స్ కోటా పథకాలు, ఇతర అన్ని రకాల సంక్షేమ ఫలాలను బషీర్ మాస్టర్‌తో పాటు స్థానిక క్రీడాకారులకు తప్పకుండా అందిస్తామని, తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హృదయపూర్వకంగా హామీ ఇచ్చారు.

## బొచ్చుశంకర్‌కు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 11 :** సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత బొచ్చు శంకర్ కు ఘన సన్మానం జరిగింది, గుడ్ల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం 8 ఇంక్లైన్ ఇంక్లైన్ కాలనీ లోని,పోతన పోతన కాలనీలో 1993 కార్మెల్ హై స్కూల్ మందమరి బ్యాచ్ కు చెందిన బొచ్చు శంకర్ వారి సతీమణి చిన్ననాటి మిత్ర బృందం పూలమాల తో ఘనంగా సన్మానించి శాలువతో సత్కరించారు, సింగరేణి ఎస్ అండ్ పిసి లో ఉద్యోగం నిర్వహిస్తూనే సామాజిక కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్న బొచ్చు శంకర్ ను పలువురు అభినందిస్తూ వారి సేవలను కొనియాడారు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేషనల్ అవార్డు రావడం పట్ల శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో మందమరి కార్మెల్ హై స్కూల్ 1993 బ్యాచ్ మిత్ర బృందం చింతల వేణు తోట రమేష్ బాణాల రాజశేఖర్ జీడి శ్రీనివాస్ కరుణ కవిత స్వర్ణలత రమాదేవి రాజేశ్వరి రొడ్డ బాబు పాముల శేషు కమటం రామస్వామి పేరాల శ్రీనివాస్ తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు,

## సొంతింటి కల సాకారం సర్కార్ లక్ష్యం-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఆగస్టు 11 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ వర్గాల ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వెనుక మానవీయ కోణం దాగి ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో నగర పాలక సంస్థ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూరు గ్రామానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.



**నిరుపేదల ఇళ్లకు అడ్డంకులు సరికాదు**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే ప్రతిపక్షాలు అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఎమ్మెల్యే విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం గిట్టక కొందరు బీఆర్ఎస్ నాయకులు కోర్టులను ఆశ్రయించి లబ్ధిదారులకు ఇబ్బందులు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.అల్గునూరులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల విషయంలోనూ అక్కడి బీఆర్ఎస్ నాయకుడు కోర్టును ఆశ్రయించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. నిరుపేదలు ఆత్మగౌరవంతో సొంతింటిలో జీవించాలనే ఆలోచనను అడ్డుకోవడం అత్యంత అమానుషమని అన్నారు.

**గత పాలనపై ఆత్మవిమర్శ చేసుకోవాలి**

గత పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎంతమందికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేశారో బీఆర్ఎస్ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలని కవ్వంపల్లి సూచించారు. కనీసం కొత్త రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని గత ప్రభుత్వం.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ఉద్యోగాల భర్తీ వంటి కార్యక్రమాలు చేపడుతుంటే విమర్శలు చేయడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు.అసత్య ప్రచారాలు చేయడం, ఇతరులపై బురదజల్లడం బీఆర్ఎస్ నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, గ్రామాల్లో ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే ప్రయత్నాలు చేయవద్దని బీఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు.

**గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి**

రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకుని కుటుంబ సభ్యులతో ఆనందంగా గృహప్రవేశాలు జరుపుకోవాలని సూచించారు.నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వేణుమాధవ్ మాట్లాడుతూ అల్గునూరుకు తొలి దశలో 94 ఇళ్లు మంజూరు చేయగా, రెండో దశలో 17 గృహాలు మంజూరు చేశామన్నారు. మూడో దశకు సంబంధించి కసరత్తు కూడా చేపట్టామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పోరండ్ల, నుస్తులాపూర్ ప్యాక్స్ అధ్యక్షులు గోపు మల్లారెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు కంది అశోక్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, తమ్మనవేణి రమేశ్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, బండపెల్లి లక్ష్మణ్, పెరుక రవీందర్, మార్క నర్సయ్య,తుర్తి అరవింద్, పెంట వినోద్ కుమార్, వై.తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అగమ్యగోచరంగా హుజూరాబాద్ మున్సిపాలిటీ

**-సమావేశాన్ని బహిష్కరించిన కౌన్సిలర్**

**-చైర్మన్ మార్పును కోరుతున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు?**

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజురాబాద్ మున్సిపాలిటీ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. మంగళవారం జరిగిన మున్సిపల్ జనరల్ బాడీ మీటింగ్ ను కౌన్సిలర్లు పార్టీలకు అతీతంగా బహిష్కరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని తో పాటు కమిషనర్ కిషన్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని కౌన్సిలర్లు ఈ సందర్భంగా ఆరోపించారు. జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి



వివరించడం లేదని, ఏం జరుగుతుందో తెలియడం లేదని, కౌన్సిలర్లకి ఎలాంటి సమాచారాన్ని ఇవ్వకపోతే ఇక ప్రజలకు ఏం చేస్తామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**ఎందుకిలా జరుగుతోంది?**

మునిసిపల్ ఎన్నికలు జరిగి కొత్త కార్యవర్గం ఎన్నికై ఆరు నెలలు కూడా గడవకముందే కార్యవర్గంలో విభేదాలు బయటపడ్డాయి. మునిసిపల్ చైర్మన్ తో పాటు కమిషనర్ కౌన్సిలర్లను సమన్వయం చేయడంలో పూర్తిగా విఫలమైనట్టు తెలుస్తోంది. కౌన్సిలర్లను పట్టించుకోకపోవడం, వారు చెప్పిన సమస్యలను కూడా పట్టించుకోకపోవడం, వినకపోవడం, ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతోనే ఈ పరిస్థితి ఎదురైనట్టు తెలుస్తోంది. సభ్యుల మధ్య ఐక్యత తీసుకురావడంలో చైర్మన్ విఫలమైనట్టు విమర్శలు వినిపిస్తున్నాయి.అలాగే మునిసిపాలన లోనూ.. పారిశుద్ధ్య పనులు, అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం లోను అనుకున్నంత స్పీడ్ కనిపించడం లేదు.ఇది కౌన్సిలర్లలో అసంతృప్తికి కారణమవుతోంది.ప్రజలకు భరోసా ఇచ్చేవిధంగా మున్సిపాలిటీ కనిపించడం లేదు.ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా పరిస్థితి ఉంది. "కమ్యూనికేషన్ గ్యాప్".. చైర్మన్.. కౌన్సిలర్ల మధ్య కొట్టొచ్చినట్టుగా కనిపిస్తోంది. చైర్మన్ సుహాసిని మొదటిసారి రాజకీయాల్లోకి రావడం, అనుభవం లేకపోవడం కూడా ఒక కారణంగా కనిపిస్తోంది. చైర్మన్ ను మార్చి అనుభవం ఉన్న వారికి బాధ్యతలు అప్పగించాలని పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు దృష్టికి తీసుకు వెళ్తున్నట్టు తెలుస్తోంది. ఏది ఏమైనా మున్సిపల్ కార్యవర్గం లో సమన్వయం కుదరకపోతే సమస్య మరింత జఠిలం అయ్యే అవకాశం కనిపిస్తోంది. మునిసిపల్ సంక్షోభం విషయంలో కాంగ్రెస్ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

## మన్నెంపల్లి గ్రామంలో మాల సంఘం నూతన కమిటి ఎన్నిక

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఆగస్టు 11 :** మాల మహానాడు తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామం కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో మాల అమరవీరుల దినోత్సవం జరపడం జరిగింది జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాట్లాడుతూ 1997లో ఆగస్టు 11వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ రాజధానిలో మాల మహానాడు ఆధ్వర్యంలో చలో



సెక్రటేరియట్ కార్యక్రమంలో ఐదు లక్షల మంది మాలలు పాల్గొని ముట్టడి దిశగా సాగుతున్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాల మహానాడు కార్యకర్తలను గుర్రాలతో తొక్కించారని దానిలో భాగంగా ఇద్దరు పానంగి శేషయ్య గారు ౧. నారాయణ తదితరులు మరణించారని వర్గీకరణలో మాలలకు రోస్టర్ పాయింట్లు తీవ్ర అన్యాయం జరిగిందని వెంటనే రోస్టర్ పాయింట్ సవరణ చేయాలని ఈ నెల ఆగస్టు 31 న హాల్ మాల చలో సెక్రటేరియట్ ముట్టడిని విజయవంతం చేయాలని మాల విద్యార్థులు మాల కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనీ ముట్టడిని విజయవంతం చేయాలని తెలిపారు .ఈ రోజు మన్నెంపల్లి మాల సంఘం నూతన గ్రామ శాఖ ఎన్నిక ఏకాగ్రవం గా జరిగినది.నూతన అధ్యక్షులు బూడిద కొమురయ్యా, ఉపాధ్యక్షులు అసోధ భూమయ్య, ప్రధాన కార్యదర్శి అసోధ బాలయ్య కోశాధికారి తుమ్మల రమేష్ ఆర్గనైజర్ బూడిద వెంకటి గౌరవ అధ్యక్షులు అసోధ అంజయ్య బూడిద రమేష్ కార్యవర్గ సభ్యులు మేడి హరీష్ బూడిద సంపత్ మాల సంగ సభ్యులు బూడిద శ్రీనివాస్ వేముల దేవేందర్ బూడిద రాజయ్య బూడిద పోచయ్య అసోధ చంద్రయ్య అసోధ కనుకయ్య అసోధ మహేష్ వేముల సంపత్ బూడిద అక్షయ్ బూడిద అశోక్ బూడిద రాజు అసోధ రాజమల్లు బూడిద మోహన్ నూతన గ్రామ శాఖ ఎన్నికలో తదితరులు పాల్గొన్నారు

# బిజెపికి హటావో,,,దేశ్‌కి బచావో,,,,,

## -దళిత లిభరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మర్వాడీ సుదర్శన్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగష్టు 11 :** కేంద్రంలో గత దశాబ్ది కాలంగా అధికారులను నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో దేశం అభివృద్ధి ప్రతి పౌరుడికి ఉపాధి సంక్షేమం సుపరిపాలన మెరుగైన భవిష్యత్తును అందిస్తామని స్పష్టమైన వాగ్దానం చేసి మరిచిందని దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్ ఆరోపించారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహకులు గుంటి వేణు దళిత లిభరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్ మాట్లాడుతూదేశం లో పెరుగుతున్న నిరుద్యోగం భరించలేని ద్రవ్యోల్బణం ధరల పెరుగుదల విస్తరిస్తున్న అసమానతలు బలహీన పడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ రోజూ రోజుకు కుచించుకు పోతున్న ప్రజాస్వామ్యం పెరుగుతున్న సామాజిక ఉద్రిక్తలను ఎదుర్కొంటుందని అయినప్పటికీ మోడీ ప్రభుత్వం బిజెపి ఆర్ఎస్ఎస్ పదేపదే మతపరమైన ధ్రువీకరణ మానసిక విజ్ఞప్తులు సూచించబడిన వివాదాల వైపు మొగ్గు చూపుతున్నాయన్నారు జవాబుదారుతనం నుండి తప్పించు కోవడానికి మతాన్ని వాడుకుంటున్నాయి వై ఫల్యాలను దాచడానికి దేశాన్నీ బ్రిటిషోని తర్వాత బిజెపి సర్వనాశనం చేసిందన్నారు,అందుకే బిజెపికి హటావో,,,,దేశ్ కి బచావో,,,, నినాదంతో కేంద్రంలో బిజెపి ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ ఆగస్టు 6 నుండి 14 వరకు ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు,ప్రజా చైతన్య యాత్ర నిర్వాహకులు గుంటి వేణు మాట్లాడుతూ కాలేశ్వరం 9వ ప్యాకేజీ పనులు యుద్ధ ప్రాతిపదికన వెంటనే పూర్తి చేయాలని ఎగువ మానేరు ప్రాజెక్టుకు స్థిరంగా నీటిని అందించే విధంగా చూడాలన్నారు, ప్రాజెక్టు వద్ద దెబ్బతిన్న ఆప్రాన్ మరమ్మతులు చేయాలి ప్రాజెక్టు దిగువ భాగంలో గల ఆప్రాన్ శిథిలావస్థకు చేరి దెబ్బతిన్నది భారీ వరదలు వచ్చినప్పుడు ప్రాజెక్ట్ పునాదులకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా ఉండేందుకు ఈ అప్రాన్ వెంటనే శాశ్వత ప్రతిపాదికన ఇంజనీరింగ్ మరమ్మతులు చేపట్టాలి కుడి ఎడమ కాలువల షటర్లు తూములకు మరమ్మత్తులు ప్రాజెక్టు కింద ఉన్న కుడి ఎడమ ప్రధాన కాలువల షట్టర్లు తూములు చాలా చోట్ల తుప్పు పట్టి పూర్తిగా పాడైపోయాయి ఫలితంగా నీటి విడుదల తీవ్ర అంతరాయం ఏర్పడి చివరియా కట్టు భూములకు సాగునీరు అందించడం లేదు వీటన్నిటికీ తక్షణమే మరమ్మతులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, 75 సంవత్సరాల తరబడి ప్రాజెక్టు లోపల భారీగా మట్టి పూడిక పేరుకు పోవడం వల్ల నీటి నిలువ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయిందన్నారు, ఆగస్టు 14 ఉదయం 11 గంటలకు నర్మాలలో పెద్ద ఎత్తున జరిగే ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పాల్గొనే ఈ కార్యక్రమానికి ఈ ప్రాంత రహి ప్రజలు నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు అయకట్టు రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు,

# మల్యాలలో యువ సమ్మేళనం

**చురకలు విలేకరి, మల్యాల, ఆగస్టు 11 :** దేశం కోసం, ధర్మం కోసం, సమాజం కోసం యువత ముందుకు రావాలని పిలుపునిస్తూ మల్యాల మండల కేంద్రంలో యువ సమ్మేళనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. "చరిత్రలో తొలిసారి మల్యాలలో యువ సమ్మేళనం" పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ నెల 12వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మల్యాలలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ వద్ద కార్యక్రమంజరుగుతుందని తెలిపారు. యువతకు సంబంధించిన వ్యక్తిత్వ వికాసం, ఉద్యోగ-వ్యాపార అవకాశాలు, సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణ, సంస్కృతి-సంప్రదాయాల పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.మల్యాల మండలంలోని యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# పాఠశాలకు శుద్ధ జలయంత్రం బహుకరణ




**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 11 :** ధర్మపురి మండలంలోని ఆరెపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఆరేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రేగొండ నారాయణ 20 వేల రూపాయల విలువగల శుద్ధ జల యంత్రాన్ని బహుకరించారు. విద్యార్థులకు శుద్ధ జలం అందించేందుకు ఈ యంత్రాన్ని బహుకరించినట్లు ఆయన తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు అధ్యాపకులు నారాయణను అభినందించారు. విద్యార్థుల కోసం శుద్ధ జలం అందించేందుకు యంత్రం అందించడం అభినందనీయమన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్ అందిస్తాం

## -ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి




**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 11:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలలో భాగమైన చేయూత పెన్షన్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి పురపాలక సంఘం ఆధ్వర్యంలో అర్హులైన ప్రజల నుంచి కొత్త పెన్షన్‌లకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించేందుకు కొత్త పెన్షన్ సహాయ కేంద్రాన్ని మంగళ వారం మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహాయ కేంద్రం ద్వారా వివిధ వర్గాలకు చెందిన అర్హులైన ప్రజలకు చేయూత పెన్షన్ పథకానికి సంబంధించిన సమాచారం, దరఖాస్తు ప్రక్రియ,అవసరమైన పత్రాలు మరియు ఇతర సహాయాన్ని అందించనున్నామని సహాయ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకునే అర్హులైన వితంతువులు,చేనేత కార్మికులు,కల్లుగీత కార్మికులు, డయాలసిస్ బాధితులు,ఫైలేరియా బాధితులు ఒంటరి మహిళలు, దివ్యాంగులు తదితర అర్హులైన ప్రజలు ఈ కొత్త పెన్షన్ సహాయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని,పెన్షన్ పథకానికి సంబంధించిన సేవలను పొందాలని మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి కోరారు.అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్ అందేలా అవసరమైన సహాయాన్ని అందిస్తామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ఇందారపు రామన్న, వార్డు కౌన్సిలర్లు, చిపిరిశెట్టి రాజేష్,సంగి ఆనంద్, ఒజ్జల లక్ష్మణ్, అయ్యోరి వేణు,విరవేణి నాగలక్ష్మి, జింజరికాని సువర్ణ, మున్సిపల్ శాఖ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో సౌకర్యాలేవి?

## -పనిచేయని లిఫ్ట్.. ఇబ్బంది పడుతున్న వికలాంగులు, వృద్ధులు

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 11 :** సబ్ డివిజన్‌కు పెద్దదిక్కుగా ఉన్న హుజురాబాద్ సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో సౌకర్యాల లేమి కొట్టొచ్చినట్టుగా కనిపిస్తోంది. జమ్మికుంట రోడ్డులోని అద్దె భవనంలో కార్యాలయం నడుస్తోంది. దీనికి శాశ్వతమైన భవనం ప్రభుత్వం నిర్మించాల్సి ఉంది. ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం సమకూరుస్తున్న ఈ కార్యాలయానికి శాశ్వత భవనం లేకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. ప్రతిరోజు చాలామంది విజిటర్స్ రిజిస్ట్రేషన్ నిమిత్తం ఇతర పనుల నిమిత్తం ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడ కనీసం తాగునీటి వసతి కూడా అందుబాటులో లేదు. వాహనాలను రోడ్డుపైనే అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయాల్సి వస్తోంది. అయితే రిజిస్ట్రార్ కార్యాలయం మొదటి అంతస్తులో ఉంది. కింద ఫ్లోర్లో డాక్యుమెంట్ రైటర్లు కూర్చుంటున్నారు. అయితే వృద్ధులు వికలాంగులు మొదటి అంతస్తుకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు. కార్యాలయంలో లిఫ్ట్ పనిచేయక చాలా రోజులైంది అని విసిటర్లు వాపోయారు. అధికారులు ఇక్కడ విజిటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో శ్రద్ధ చూపడం లేదని తెలుస్తోంది. వికలాంగులు వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని అధికారులు కనీస సౌకర్యాలను కల్పించాలని లిఫ్టు ను బాగు చేయించాలని పలువురు కోరుతున్నారు.

# మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

## -ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 11:** మొక్కల పెంపకం తో ప్రకృతి పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు ధర్మపురి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి కౌన్సిలర్ లతో అధికారుల తో కలిసి కదంబం మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెట్లు మనిషి జీవనానికి ఎంతో అవసరమని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు ప్రజలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. వనమహోత్సవంలో పట్టణ ప్రజలు కూడా భాగస్వాములై తమ ఇళ్ల పరిసరాల్లో మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.పచ్చదనం పెరిగితే పర్యావరణ సమతుల్యత కాపాడబడటంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని చైర్ పర్సన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ఇందారపు రామన్న ,వార్డు కౌన్సిలర్లు,చిపిరిశెట్టి రాజేష్, సంగి ఆనంద్,అయ్యోరి వేణు, ఒజ్జల లక్ష్మణ్, చుక్క సంధ్య,వంకుడొతు విజయ్ బాబు,జింజరికాని సువర్ణ,కొమిరెల్లి పవన్,విరవేణి నాగలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు,మేనేజర్ గంగాధర్ , సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# పాత్రికేయులపై కక్షగట్టిన కాంగ్రెస్ నేత "గూడూరి"

**-కాంగ్రెస్ నేత ఇంటికి వెళ్లిన పాత్రికేయులు**
**-కనికరించని స్వామిరెడ్డి**
**-అధికారపార్టీలో ఉంటూ.. ప్రభుత్వంపై విమర్శలు**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

పాత్రికేయంతో ప్రజలకు, ప్రభుత్వానికి,అధికార యంత్రాంగానికి వారధిలా పనిచేస్తూ..ప్రతినిత్యం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ..వాటి పరిష్కారానికి రాత్రనక పగలనక కృషి చేస్తున్న హుజురాబాద్ పాత్రికేయులపై కాంగ్రెస్ నేత గూడూరి స్వామిరెడ్డి కక్ష గట్టాడు. హుజురాబాద్ పట్టణంలో కేసి క్యాంపులో ప్రభుత్వ స్థలంలో పాత్రికేయులకు స్థలాలు ఇస్తే..వాటిపై కోర్టుకు వెళ్ళాడు.గత మూడేళ్ళుగా పాత్రికేయులు కేసు ఉపసంహరించుకోవాలని,తమకు న్యాయం చేయాలని కాంగ్రెస్ నేతల చుట్టూ...తిరిగినా ఫలితం కనిపించడం లేదు.పాత్రికేయుల ఆవేదన హుజురాబాద్ లో మాత్రం అరణ్యరోదనే అవుతోంది.

**అధికార పార్టీలో ఉంటూ ప్రభుత్వంపై విమర్శలు**

కోర్టులో తమ ఇళ్ల స్థలాలపై వేసిన కేసు ఉపసంహరించుకోవాలని కోరుతూ..పాత్రికేయులంతా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, ప్రధాన కార్యదర్శి కామని రవీందర్ ఆధ్వర్యంలో ఇప్పల నర్సింగాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ నేత గూడూరి స్వామిరెడ్డి ఇంటికి పాత్రికేయులు మంగళవారం ఉదయం వెళ్లారు.ఆయనకు బొకే ఇచ్చి సామరస్య పూర్వక వాతావణంలో కేసు ఉపసంహరించుకోవాలని కోరారు. అయితే ఇందులో తన పాత్రేమీ లేదు అన్నట్టుగా అయన మాట్లాడడం విస్మయాన్ని కలిగించింది.ఈ సందర్భం గా కాంగ్రెస్ ప్రభుత్వం, పాలన చెత్తగా ఉందని, పనులు కావడం లేదంటూ అయన బహిరంగంగా విమర్శలు చేయడం గమనార్హం.అయితే.. స్వామిరెడ్డి ఇంట్లో ఇద్దరు కీలకమైన పదవుల్లో కాంగ్రెస్ పార్టీలో ఉండడం గమనార్హం.స్వామిరెడ్డి సతీమణి గూడూరి రాజేశ్వరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా,కోడలు గూడూరి అంజలి మున్సిపల్ వైస్ చైర్మన్గా ఉండడం గమనార్హం.అయన చేసిన విమర్శల నేపథ్యంలో పలువురు కాంగ్రెస్‌లో ఉన్న పదవులకు రాజీనామా చేయాలని, లేకుంటే..కాంగ్రెస్ అధిష్ఠానమే వారిని సస్పెండ్ చేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**పట్టించుకోని కాంగ్రెస్ నేతలు**

కాంగ్రెస్ నేత గూడూరి స్వామిరెడ్డి పాత్రికేయుల ఇళ్ల స్థలాలపై కేసు వేసి కావాలని సమస్య పరిష్కారానికి ముందుకు రావడం లేదనే విమర్శలు న్నాయి. ఈ విషయాన్ని పాత్రికేయులు పలుసార్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం కనిపించడం లేదు.రెక్కాడితే గాని డొక్కాడని పాత్రికేయులపై కేసులు వేయడం వారిని,వారి కుటుంబాలను ఆవేదనకు గురిచేయడం విస్మయానికి గురి చేస్తోంది.ఇందులో అందరూ గ్రామీణ వాతావరణం నుండి వచ్చిన పాత్రికేయులే ఉన్నారు.పాత్రికేయుల పిల్లలు, భార్యలు, తల్లిదండ్రులు కాంగ్రెస్ నేతల తీరుతో.. మానసిక ఆందోళనకు గురవుతున్నారు. ఎవరైనా కుటుంబ సభ్యులు చనిపోతే.. కిరాయి ఇళ్లల్లో కూడా ఉండలేని దుస్థితిలో పాత్రికేయులు ఉన్నారు. తమ ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఫలించి ప్రభుత్వం కనికరించి 120 గజాల స్థలాన్ని ప్రభుత్వం ఇస్తే.. నోటికాడి బుక్కను చెడగొడుతున్న విధంగా వ్యవహ రించడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. పెద్ద కేసులను సైతం లోక్ అదాలత్ ద్వారా రాజీ చేస్తున్నారని,రాజీమార్గం ద్వారా సమస్య లు పరిష్కరించుకోవాలని కోర్టులు సూచిస్తున్నాయని పాత్రికేయులు గుర్తు చేస్తున్నారు.కేసి క్యాంపులో చాలా ఏళు ్లగా నిరుపయోగంగా ఉందని, ఇక్కడి స్థలాలు కబ్జాకు కూడా గురైనా ఎవరు పట్టించుకోలేదన్నారు. వివాద రహిత స్థలాన్ని వివాదం చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నిస్తున్నారు.

**ఎన్నో కబ్జాలపై స్పందించని నేతలు**

హుజురాబాద్లో ఎన్నో విలువైన ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురయ్యాయి. చెరువులు,కుంటలను,శిఖం భూములను , అసైన్డ్ భూములను, ఎస్సారెస్పీ భూములను ఎందరో కబ్జా చేసారు. ఇందులో పెద్ద తలలు కూడా ఉన్నాయి. అయినప్పటికీ అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఏనాడూ స్పందించలేదు. ప్రభుత్వం న్యాయబద్దంగా కేసి క్యాంపు లో ఉన్న ప్రభుత్వ స్థలంలో విలేకరులకు పట్టాలు ఇస్తే.. అడ్డుకోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఇదే కేసి క్యాంపులో ఇంకా చాలా ప్రభుత్వ స్థలం ఉందని ఇక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ కార్యాలయాలు కూడా నిర్మిస్తున్నారని కానీ కేవలం విలేకరులకు ఇచ్చిన పట్టాలపై ఎందుకు ఇంత అక్కసు అని పలువురు ప్రశ్నిస్తున్నారు.కోరేం సుధాకర్ రెడ్డి, నంబి భరణి కుమార్, కేదాసి శ్రీధర్, టేకుల సాగర్,ఎడ్ల కుమార్, నిమ్మటూరి సాయికృష్ణ, పబ్బ తిరుపతి,మచ్చిక చందు,గోపిగాని మహేష్,ఎన్టీవీ రాజు, పోతరాజు సంపత్,నాగవెల్లి రాజు, ఫయిామ్,భారత రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**పోరాట కార్యాచరణ ముందుకు తీసుకువెళతాం : ప్రెస్ క్లబ్**

హుజురాబాద్ పట్టణంలో పాత్రికేయుల ఇళ్ల స్థలాలపై ఆందోళనను కొనసాగిస్తామని, ఉధృతం చేస్తామని ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కాయిత రాములు,కామని రవీందర్ స్పష్టం చేసారు.తాము ఎన్నో రకాలుగా సమరస్యక పూర్వ వాతావరణంలో నిరుపేదలైన పాత్రికేయుల,వారి కుటుంబాల భవిష్యత్తుకు సంబంధించిన సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేస్తుండగా అధికార పార్టీ నేతలు, ప్రభుత్వం పట్టించుకోకపోగా.. పాత్రికేయులను చిన్నచూపు చూడడం, వారిపై కక్షకట్టడం తగదన్నారు. దీనిపై ఎంతటి పోరాటానికైనా సన్నద్ధమవు తామని అన్నారు. ప్రభుత్వం, రెవిన్యూ శాఖ అధికారికంగా ఇచ్చిన పట్టాలపై కోర్టుకు వెళ్లడం తగదన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు వెల్లడించాడు. ఇప్పటికైనా అధికార పార్టీ నేతలు, మంత్రులు స్పందించి సుదీర్ఘ కాలంగా పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

# హుజురాబాద్‌లో..కాంగ్రెస్.. బిఆర్ఎస్ మాటల యుద్ధం

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**





హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్.. బి ఆర్ ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరింది. కమలాపూర్ లో సోమవారం జరిగిన డబ్బులు బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో వేదికపై మంత్రులను ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అడ్డుకునేందుకు ప్రయత్నం చేయడం దీనికి కారణమైంది. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ మంగళవారం.. కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి ఏమీ చేయలేదని.. ఎమ్మెల్సీగా కూడా ఏమీ చేయలేదని ఆరోపించారు. కౌశిక్ రెడ్డి సోషల్ మీడియాలో కనిపిస్తున్నారని.. రీల్స్ చేస్తున్నారని.. విమర్శించారు. దీంతోపాటు కౌశిక్ రెడ్డికి రాళ్లతో సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. రాళ్లతో అన్న పదాన్ని వాడడం.. బి ఆర్ ఎస్ నేతల ఆగ్రహానికి కారణమైంది. ఎమ్మెల్యేకు రాళ్లతో సమాధానం చెప్పడం ఏమిటి? దాడి చేస్తారా? అంటూ బిఆర్ఎస్ నేతలు ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డిని టచ్ చేసి చూడాలని.. ఆయన ప్రజాభిమానం ఉన్న నేత అని, ప్రజల ఓట్లతో గెలిచాడని, ప్రజాస్వామ్యంలో దాడులు ఎలా ప్రోత్సహిస్తారని బిఆర్ఎస్ నేతలు కన్నూరి సత్యనారాయణరావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ప్రశ్నించారు. ఇలాంటి విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఏది ఏమైనా కాంగ్రెస్ బి ఆర్ ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం ఎటు దారితీస్తుందోననే ఉత్కంఠ నెలకొంది.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి



**-రైతాంగానికి మంచి పంటలు పండాలి**
**-కళాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా**
**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 11 :** తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతాంగానికి మంచి పంటలు పండాలని, కళాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగలో మాజీ మంత్రి,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాకారులు, ఆడబిడ్డలు బోనాలు ఎత్తుకుని ఘనంగా నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి కాలం అనుకూలంగా ఉండాలని ఆకాంక్షించారు. రైతాంగానికి మంచి పంటలు పండాలని, సమాజం శాంతి,సౌభాగ్యాలతో కళకళలాడాలని కోరుతూ ఆడబిడ్డలు బోనాలు ఎత్తుకుని పండుగను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో అప్పటి ఉద్యమ నాయకత్వం పిలుపు మేరకు కళాకారులు, జానపద కళాకారులు కీలక పాత్ర పోషించారని జీవన్ రెడ్డి గుర్తుచేశారు. గజ్జె కట్టి ప్రజలను చైతన్యపరిచారని, తెలంగాణ భావనలను ప్రజల్లోకి తీసుకెళ్లారని అన్నారు. నీళ్లు, నిధులు,నియామకాలు తెలంగాణ ప్రజల హక్కులనే భావనను ప్రజల్లో బలంగా నాటడంలో కళాకారుల పాత్ర మరువలేనిదన్నారు. గోదావరి, కృష్ణా జలాలపై తెలంగాణకు హక్కులు సాధించుకోవాలనే ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కళాకారులు ముందుండి పనిచేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం పూర్తయినప్పటికీ ఇంకా సాధించాల్సింది ఎంతో ఉందన్నారు.రాబోయే కాలంలో జల వనరులపై హక్కులు సాధించడం తో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి ఒక్కరికీ విద్య,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలని ఆకాంక్షించారు. జగిత్యాల ఉద్యమాల గడ్డ అని, తెలంగాణ ఉద్యమంలో జగిత్యాల ప్రత్యేక పాత్ర పోషించిందని జీవన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు జగిత్యాల కళాకారులు నిస్వార్థంగా ముందుకు వచ్చి ప్రజలను చైతన్యపరిచారని గుర్తుచేశారు.ప్రస్తుతం కళాకారులు,ఆడబిడ్డలు బోనాలు ఎత్తుకుని నిర్వహించిన ఈ కార్యక్ర మాన్ని చూస్తుంటే తెలంగాణ తల్లి బోనం ఎత్తుకుని ముందుకు సాగుతు న్నట్లుగా అనిపిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కళాకారులు చేసిన కృషికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ కళాకారులను ఆదరించే విధంగా, వారికి అండగా నిలిచే విధంగా తాము కృషి చేస్తామని చెప్పారు. కళాకారులకు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,తాను కూడా ఒక సోదరుడిగా, ఆప్తుడిగా వారికి తోడుగా ఉంటానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## రంగధాముని పల్లి వాసికి పిహెచ్ పట్టా



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఆగస్టు 11 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రంగధామునిపల్లి గ్రామానికి చెందిన బర్ల మల్లేష్ యాదవ్ న్యాయ శాస్త్రంలో పిహెచ్ పట్టా అందుకున్నారు. తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా సేవలందిస్తున్న మల్లేష్ యాదవ్ ఉస్మానియా యూనివర్సిటీలో ది రోల్ × ఆఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అండర్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ ఇన్ ఇండియాఅనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. ప్రొఫెసర్ కే. పంత్ నాయక్ పర్యవేక్షణలో న్యాయ శాస్త్రంలో పరిశోధనను సమర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ ఎల్ బీ, నల్సార్ యూనివర్సిటీ నుంచి ఎల్ ఎల్ ఎం పూర్తి చేయడంతో పాటు తాజాగా న్యాయ విద్యలో పిహెచ్ పట్టా అందుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.